# ఉద్యోగం పేరుతో మోసం

## రిటైర్డ్ ఉద్యోగి వద్ద రూ.25 లక్షల నగదు కాజేత

మేడిపల్లి, మే 29 : దళిత బంధు కింద వాహనం, ఉద్యోగం ఇప్పిస్తానని రిటైర్డ్ ఉద్యోగి వద్ద ఓ వ్యక్తి రూ.25 లక్షల నగదు కాజేసిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పీర్జాదిగూడ రాధాకృష్ణ కాలనీకి చెందిన బుడుత వినోద్‌కుమార్‌కు (62) నాలుగేళ్ల క్రితం ఖైరతాబాద్ ఆనంద్ నగర్‌కు చెందిన చంద్రగిరి శ్రీకాంత్ (35) పరిచయమయ్యాడు. వినోద్‌కుమార్ పెద్ద కుమారుడికి ఉద్యోగం ఇప్పిస్తానంటూ తొలుత 2.12 లక్షలు అనంతరం 6లక్షలు వసూల్ చేశాడు. చిన్న కుమారుడికి ఉద్యోగం పేరిట 2.12లక్షలు, కుమార్తె శ్వేతకు ఉద్యోగం ఇప్పిస్తామని 4లక్షలు తీసుకున్నాడు. దళిత బంధు కింద వాహనం మంజూరు చేయిస్తానని మరో 2లక్షలు వ్యక్తి గత అవసరాల కోసం 8లక్షలు తీసుకున్నాడు. మొత్తం రూ.25 లక్షలు తీసుకున్నప్పటికీ ఉద్యోగాలు రాలేదు. దీంతో వినోద్ కుమార్ నా డబ్బులు నాకు ఇవ్వమని శ్రీకాంత్‌ను అడిగితే చెక్కులు ఇచ్చాడు. అవి బౌన్స్ అయ్యాయి. దీంతో బాధితుడు మేడిపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీ జీవోతో.. భూ కబ్జాకు యత్నం

### ముగ్గురు నిందితుల అరెస్ట్ | తహసీల్దార్ ఫిర్యాదుతో గుట్టు రట్టు

### పరారీలో మాజీ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడు ముఠా

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న కూకట్‌పల్లి డీసీపీ శ్రీనివాస్, క్రైమ్ డీసీపీ ముత్యంరెడ్డి

సిటీబ్యూరో, మే 29 (నమస్తే తెలంగాణ): నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు (జీవోలు) సృష్టించి రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకుని, విక్రయించేందుకు యత్నించిన ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. గండిపేటలోని ప్రభుత్వ పోరంబోకు భూమిపై తప్పుడు హక్కులు చూపిస్తూ నకిలీ జీవోలు తయారు చేసి, సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసిన ముఠాలోని ముగ్గు రు నిందితులను అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మనాయుడుతోపాటు ముఠా సభ్యుల కోసం గాలిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. శుక్రవారం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీసు కమిషనరేట్‌లో విలేకరుల సమావేశంలో కూకట్‌పల్లి డీసీపీ శ్రీనివాస్, క్రైమ్ డీసీపీ ముత్యంరెడ్డి కేసు పూర్వాపరాలను వెల్లడించారు. నకిలీ జీవోలతో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టేందుకు యత్నించిన ముఠాపై గండిపేట మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టడంతో ఈ భూబాగోతం భయటపడిందని డీసీపీ తెలిపారు. గండిపేటలోని సర్వే నంబర్ 18లో ఉన్న సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తుల పేర్లపైన క్రమబద్ధీకరించినట్లు చూపిస్తూ ఐదు నకిలీ జీవోలను తయారు చేసి, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా వేదికల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసినట్లు గుర్తించారు.

### కోర్టు కొట్టేసినా...

గండిపేట గ్రామానికి చెందిన దివంగత దశరథ్ కుటుంబ సభ్యులు నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల రామస్వామి, మంగా తదితరులు గండిపేటలోని సర్వే నంబర్ 18లో ఉన్న ప్రభుత్వ పోరంబోకు భూమిపై తమకే హక్కులు ఉన్నట్లు ప్రచారం చేసుకోవడంతోపాటు ఈ భూమిపై హక్కుల కోసం రెవెన్యూ శాఖపై హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారించిన న్యాయస్థానం 2025 అక్టోబర్‌లో నిందితులు వేసిన పిటిషన్లను కొట్టివేసింది. అయితే కోర్టు తీర్పు వచ్చిన తర్వాత కూడా నిందితులు వెనక్కి తగ్గకుండా భారీ కుట్రకు తెర లేపినట్లు పోలీసులు వెల్లడించారు. బొల్ల రమేష్, వైసీపీ మాజీ ఎమ్మెల్యే బ్రహ్మ నాయుడు తదితరులతో కలిసి ఎకరానికి రూ.3.5 కోట్ల చొప్పున ఈ భూమిని విక్రయించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

### నకిలీ జీవోలు.. కోట్లలో లావాదేవీలు

ఈ భూ వ్యవహారాన్ని చట్టబద్ధమైనదిగా చూపించేందుకు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వులు, తప్పుడు భూపత్రాలు సృష్టించి, ప్రభుత్వమే భూమిని క్రమబద్ధీకరించి తమకు కేటాయించిందని చూపినట్లు పోలీసులు తెలిపారు. ఈ కుట్రలో భాగంగా నిందితులు పరస్పరం ఎంఓయూలు కూడా కుదుర్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ భూ వ్యవహారాలలో ఇప్పటివరకు సుమారు రూ.4 కోట్ల వరకు లావాదేవీలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. కాగా బిల్లా బ్రహ్మనాయుడి ఖాతా నుంచి రెండు విడతల్లో 1.25కోట్ల మేర డబ్బు బదిలీ జరిగినట్లు గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అయితే సునీల్, రాధాకృష్ణ తదితరులు మధ్యవర్తులుగా వ్యవహరించి అక్రమ భూ లావాదేవీలకు సహకరించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు.

### సోదాల్లో కీలక ఆధారాల స్వాధీనం

కోర్టు అనుమతితో నిందితుల నివాసాల్లో నిర్వహించిన సోదాల్లో బ్యాంక్ పాస్ బుక్‌లు, ఒప్పంద పత్రాలు, మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. వీటిలో కీలక డిజిటల్ ఆధారాలు లభించినట్లు సమాచారం. నకిలీ పత్రాలు సృష్టించిన నిమ్మల రాజేష్ గౌడ్, నిమ్మల వేణుగోపాల్, నిమ్మల సాయి కిరణ్‌లను అరెస్టు చేసినట్లు డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. పరారీలో ఉన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్ల బ్రహ్మ నాయుడు, బొల్ల రమేష్, సునీల్, రాధాకృష్ణ తదితరులను పట్టుకోవడం కోసం నాలుగు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు డీసీపీ వెల్లడించారు. ఈ కేసును డీసీపీ సిహెచ్.శ్రీనివాస్, డీసీపీ (క్రైమ్స్) ఏ.ముత్యంరెడ్డి, డీసీపీ (సైబర్ క్రైమ్స్) సాయి మనోహర్, అదనపు డీసీపీ ఉదయ్‌రెడ్డి పర్యవేక్షణలో నాలుగు బృందాలు దర్యాప్తు చేస్తున్నాయి.


## ప్రసాదిత్య ARC లిమిటెడ్

గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్ (PARAS)

మెస్సర్స్ టూరిజం అండ్ ట్రావెల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క సెక్యూర్డ్ ఆస్తి అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1)కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

మెస్సర్స్ టూరిజం అండ్ ట్రావెల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి మెస్సర్స్ ప్రసాదిత్య ARC లిమిటెడ్ (PARC) (గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్) కు చెల్లించవలసిన **బకాయి 30.04.2026 నాటికి రూ.68,93,58,779/- (అరవై ఎనిమిది కోట్ల తొంభై మూడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే)** ప్లస్ దానిపై తదుపరి వడ్డీ మరియు ఖర్చులతో సహా రాబట్టుకొనుటకు దిగువ పేర్కొన్న తేదీ, సమయం మరియు ప్రదేశంలో **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" మరియు "ఉన్నవి ఉన్నట్లుగా"** ప్రాతిపదికన సీల్డ్ టెండర్లు కమ్ ఇ-వేలం ద్వారా SARFAESI చట్టంలోని నిబంధనల ప్రకారం, దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి విక్రయించబడుతోందని సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

**సెక్యూర్డ్ స్థిరాస్తి వివరణ**

**రిజర్వ్ ధర: రూ.7,50,00,000/-** | **బయానా: రూ.75,00,000/-**

మెస్సర్స్ టైమ్ అండ్ మీడియాకు చెందిన, షేక్‌పేట్ రెవెన్యూ మండలం, షేక్‌పేట్ గ్రామంలోని సర్వే నెం. 120 మరియు 121లో భాగమైన, ఇంటి నెం. 8-2-608/1/4 మరియు 8-2-608/1/5, రోడ్ నెం. 10, బంజారా హిల్స్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న, 357.5 చదరపు గజాలు లేదా 298.90 చదరపు మీటర్ల విస్తీర్ణం యావత్తు, సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 8-2-608/1/6; దక్షిణం: పొరుగువారి ఇల్లు; తూర్పు: 40 అడుగుల వెడల్పు గల రోడ్డు; పడమర: ఇంటి నెం. 8-2-608/1/4 & 5 యొక్క భాగం.

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కోసం, M/s ప్రసాదిత్య ARC లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా, www.paras.org.in/tendersలో అందించిన లింక్‌ను చూడండి.

షెడ్యూల్ ఆస్తి(ల) అమ్మకం, సర్వీస్ ప్రొవైడర్ http://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా "ఆన్‌లైన్-వేలం అమ్మకం" పద్ధతిని అనుసరించి నిర్వహించబడుతుంది. ఇ-వేలం తేదీ, బిడ్ ఫారం దాఖలు చేయడానికి చివరి తేదీ, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంపుదల మొత్తం మరియు ఇ-వేలం సమయం వంటి వివరాలు కింద పేర్కొనబడ్డాయి:

**ఇ-వేలం తేదీ: 30.06.2026**

బిడ్ దాఖలుకు చివరి తేదీ: 29.06.2026 (సాయంత్రం 05.00 గంటలు)

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల మొత్తం | ఇ-వేలం సమయం మధ్య |
|---|---|---|---|
| రూ.7,50,00,000/- | రూ.75,00,000/- | రూ. 5,00,000/- | ఉ.11.00 గం. నుండి మ.12.00 గం. వరకు |

* ఇ-వేలం సమయం - ప్రతి 5 నిమిషాలకు ఆటో పొడిగింపు నిబంధనతో, అనగా, వేలం ముగియడానికి ముందే బిడ్ వేస్తే, ఇ-వేలం ముగింపు సమయం ప్రతి 5 నిమిషాలకు పొడిగించబడుతుంది.

ఈ అమ్మకంలో, సర్వీస్ ప్రొవైడర్ https://www.bankeauction.com వెబ్‌సైట్ ద్వారా జరిగే "ఆన్‌లైన్ ఇ-వేలం"లో పాల్గొనవలసిందిగా సాధారణ ప్రజలకు సూచించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ చిరునామా వివరాలు: - మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి: (1) శ్రీ ధరణి కృష్ణ, సంప్రదింపు నెం.9948182222, ఇ-మెయిల్ ఐడి: (1) dharani.p@c1india.com & (2) andhra@c1india.com

పాల్గొనదలచిన వారు/బిడ్డర్లు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కోసం https://www.bankeauction.com వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించడమైనది. అలాగే, తమ బిడ్ ఫారమ్‌లను దాఖలు చేయడానికి మరియు ఇ-వేలం అమ్మకపు కార్యకలాపాలలో పాల్గొనడానికి, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్, సహాయం, విధానం, ఇ-వేలం గురించి ఆన్‌లైన్ శిక్షణ మొదలైన వాటి కోసం సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసి ఉంటుంది. పాల్గొనడానికి ఆసక్తి ఉన్నవారు బయానా మొత్తాన్ని RTGS/NEFT/ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ ద్వారా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క దిగువ పేర్కొన్న ఇ-వేలం కలెక్షన్‌కు జమ చేయాలి:

| | |
|---|---|
| ఖాతా నెం. | 100631100000229 |
| సెక్యూర్డ్ క్రెడిటార్ | మెస్సర్స్ ప్రసాదిత్య ARC లిమిటెడ్ |
| బ్యాంకు | యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా |
| శాఖ | మిడ్ కార్పొరేట్ బ్రాంచ్ - పంజాగుట్ట హైదరాబాద్ |
| IFSC కోడ్ | UBIN05779012 |

వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు, పైన పేర్కొన్న వేలం పట్టికలో సూచించిన చివరి తేదీలోగా, బయానా డిపాజిట్ చేసినట్లు రుజువు, పాన్ కార్డ్, ఆధార్, చిరునామా మరియు గుర్తింపు రుజువు వంటి అవసరమైన వివరాలతో బిడ్ ఫారాలను ఆన్‌లైన్‌లో దాఖలు చేయాలని సూచించడమైనది.

కాగోరు బిడ్డర్లు, తగువిధంగా పూర్తి చేసిన బిడ్ ఫారం యొక్క హార్డ్ కాపీని, పైన పేర్కొన్న పత్రాల స్వీయ-ధృవీకరించిన కాపీలతో పాటు, రిజిస్టర్డ్ పోస్ట్/స్పీడ్ పోస్ట్/కొరియర్ ద్వారా, 29.06.2026 తేదీన సాయంత్రం 05.00 గంటలలోపు దిగువ చిరునామాకు చేరేలా పంపాలి:

శ్రీ కె.వి. రామకృష్ణ ప్రసాద్, అధీకృత అధికారి, మెస్సర్స్ ప్రసాదిత్య ఏఆర్‌సి లిమిటెడ్ (గతంలో పృథ్వీ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ సెక్యూరిటైజేషన్ కంపెనీ లిమిటెడ్), డోర్ నెం. 1-55, 4వ అంతస్తు, 'రాజా ప్రసాదము', మసీద్ బండా రోడ్, కొండాపూర్, హైదరాబాద్ 500 084. తపాలా ఆలస్యాలు పరిగణించబడవు. ఇ-వేలంలో పాల్గొనడానికి ముందు, వేలం వేయాలనుకునే బిడ్డర్లు ఆస్తిని సందర్శించి, దాని వివరాల గురించి పూర్తిగా సంతృప్తి చెందాలని కూడా సూచించడమైనది.

**ఆస్తిని తనిఖీ చేయవలసిన తేదీ మరియు సమయం: 20.06.2026, ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల మధ్య మాత్రమే.**

ఈ-వేలం అమ్మకం కింద ఉన్న టైటిల్ ప్రాపర్టీ గురించి తగిన శ్రద్ధ వహించి, సంతృప్తి చెందడం కోసం, ఆసక్తిగల పాల్గొనేవారు వివరణాత్మక విచారణలు, నియమ నిబంధనలు, సందేహాలు, మార్గదర్శకత్వం, షెడ్యూల్ ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్‌ల కాపీలు మరియు తాజా రుణభారాల సర్టిఫికేట్ల పరిశీలన కొరకు శ్రీ కె.వి. రామకృష్ణ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ (లీగల్ & రిజల్యూషన్స్), (సంప్రదించవలసిన మొబైల్ నెం. 91-9652250044 - ఆఫీస్ ల్యాండ్‌లైన్ నెం. 040-41413314 (ఇ-మెయిల్ ఐడి: ramakrishnaprasadkv@paras.org.in) గారిని సంప్రదించవలసిందిగా సూచించడమైనది.

పైన షెడ్యూల్ చేయబడిన వేలం ఏ కారణం చేతనైనా విఫలమైన పక్షంలో, SARFAESI చట్టం, 2002లోని నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ద్వారా ప్రైవేట్ ఒప్పందం పద్ధతిలో వేలం కింద సెక్యూర్డ్ ఆస్తులను విక్రయించే హక్కు PARASకు ఉంటుంది. పైన పేర్కొన్న తేదీన అమ్మకం నిర్వహించడం మరియు ఇతర వివరాల గురించి **M/s. టూరిజం అండ్ ట్రావెల్ మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క రుణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులకు కూడా ఇది ఒక నోటీసు.

తేదీ: 26.05.2026
ప్రదేశం: హైదరాబాద్ | అధీకృత అధికారి

మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

# మెకానిక్ షెడ్డులో అగ్నిప్రమాదం

కుత్బుల్లాపూర్, మే 29: సుభాష్‌నగర్ డివిజన్ పైపులైన్ రోడ్డు మార్గంలో ఉన్న ఓ మెకానిక్ కారు షెడ్డులో ఒక్కసారిగా మంటలు చెలరేగిన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. తిరుమల వైన్స్ ఎదురుగా ఉన్న ఓ కారు మెకానిక్ షెడ్డులో కరెంటు షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే మెకానిక్ షెడ్డులోని కొన్ని కార్లు స్వల్పంగా కాలిపోవడంతోపాటు ఆ ప్రాంతమంతా పొగ కమ్మేయడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. కాగా ప్రమాదం జరిగిన మెకానిక్ షెడ్డుకు ఆనుకొని ఒక ఐదంతస్తుల భవనంతోపాటు ఫర్నిచర్ దుకాణం, ఇతర షాపులు ఉన్నాయి. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో చేరి మంటలు ఆర్పేయడంతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఘటనపై పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రమాదకర భవనంలో బడి

- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో నిర్లక్ష్యంపై హైకోర్టు ఆగ్రహం
- సత్వర నిర్ణయం తీసుకోవాలని ఆదేశం
- తార్నాక ప్రభుత్వ బాలికల పాఠశాలపై హైకోర్టు సీరియస్

హైదరాబాద్, మే 29, (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలోని తార్నాకలోని 65 ఏళ్ల క్రితం నిర్మించిన ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా విజయడెయిరీ ఆవరణలోని రెండు క్వార్టర్లను కేటాయించే అంశంపై ప్రభుత్వం ఇప్పటికీ నిర్ణయం తీసుకోకపోవడంపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి సమయం దగ్గరపడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడాన్ని తప్పుబట్టింది. సత్వరమే నిర్ణయం తీసుకోవాలని, లేనిపక్షంలో తదుపరి విచారణకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) వ్యక్తిగత హాజరుకు ఆదేశాలు జారీ చేయాల్సి వస్తుందని హెచ్చరించింది. తార్నాకలోని విజయ డెయిరీ ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలకు తగిన భవనం, మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ కె.త్రిపురతోపాటు మరో ఎనిమిది మంది తల్లిదండ్రులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని జస్టిస్ సుద్దాల చలపతిరావు శుక్రవారం విచారించారు. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరపు న్యాయవాది ప్రభాకర్ వాదనలు వినిపిస్తూ, 1961 నుంచి విజయ డెయిరీ ఆవరణలో ఈ పాఠశాల కొనసాగుతోందన్నారు. అప్పట్లో డెయిరీ ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ఈ పాఠశాలలో ప్రస్తుతం తార్నాక పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది విద్యార్థినులు చదువుతున్నారని వివరించారు. అయితే పాఠశాల నడుస్తున్న క్వార్టర్లు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థినుల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. అదే ఆవరణలోని ఎ-టైప్ క్వార్టర్లలో రెండు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని పాఠశాలకు కేటాయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. విజయ డెయిరీ కార్యకలాపాలు ఇప్పటికే రంగారెడ్డి జిల్లా రావిర్యాలకు తరలిపోయాయని చెప్పారు. తార్నాకలోని భవనాలు, క్వార్టర్లు ఖాళీగా ఉన్నా.. పాఠశాల అవసరాల కోసం రెండు గదులను కేటాయించడం లేదన్నారు. విజయ డెయిరీకి కేటాయించిన 42 ఎకరాల భూమిలో ఐదు ఎకరాలను ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి కేటాయించాలని గత ఏడాది ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించినా ఫలితం లేకపోయిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు, భద్రతకు సంబంధించిన అంశాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వాదించారు. వాదనలపై హైకోర్టు స్పందిస్తూ, పిల్లల విద్యా హక్కు, భద్రత అంశాల్లో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న భవనంలో విద్యార్థినులు చదువుకోవడం సురక్షితం కాదని అభిప్రాయపడింది. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని తేల్చి చెప్పింది. తల్లిదండ్రులు సమర్పించిన వినతిపత్రాన్ని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. తదుపరి విచారణ నాటికి నిర్ణయం తీసుకోకపోతే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వ్యక్తిగత హాజరుకు ఆదేశాలు ఇవ్వాల్సి ఉంటుందని హెచ్చరించి విచారణను వాయిదా వేసింది.

# ఎబోలా వైరస్‌పై గ్రేటర్‌లో అలర్ట్

గాంధీ ఆస్పత్రిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

సిటీబ్యూరో, మే 29 (నమస్తే తెలంగాణ): ఆఫ్రికా దేశాలను వణికిస్తున్న ఎబోలా వైరస్‌తో కేంద్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఎబోలా వైరస్ మన దేశంలో గాని, రాష్ట్రంలోగాని వచ్చే అవకాశాలు పెద్దగా లేవని, అయితే ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికుల ద్వారా వైరస్ వ్యాప్తి చెందే అవకాశాలున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు వైద్య నిపుణులు. ఈ నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ మార్గదర్శకాల ప్రకారం శంషాబాద్ విమానాశ్రయంలో విదేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ముందస్తు చర్యగా గాంధీ దవాఖానలో 25పడకల సామర్థ్యంతో ఎబోలా నోడల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు గాంధీ సూపరింటెండెంట్ డా.వాణి వెల్లడించారు. గాంధీ దవాఖానలో ఏర్పాటు చేసిన ఎబోలా స్టేట్ నోడల్ సెంటర్‌ను నేషనల్ సెంటర్ ఫర్ డిజీస్ కంట్రోల్ సెంట్రల్ కమిటీకి చెందిన ముగ్గురు అధికారుల బృందం శుక్రవారం సందర్శించింది. ఆస్పత్రి ప్రధాన భవనం ఏడో అంతస్తులో 8 గదుల్లో 25 పడకలతో నోడల్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని సూపరింటెండెంట్ డా.వాణి వివరించారు. అనంతరం సెంట్రల్ కమిటీ ప్రతినిధులు ఎన్‌సీడీసీ జాయింట్ డైరెక్టర్ డా.ప్రవీణ్ మాదల, బీబీనగర్ ఎయిమ్స్ మైక్రోబయోలజిస్ట్ డా.రాహుల్ గార్డ్, ఎస్‌ఆర్‌డీ వరుణ్‌లు గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.వాణి, ఎబలా స్టేట్ నోడల్ అధికారి ప్రొ.సునీల్ కుమార్, జనరల్ మెడిసిన్ అసోషియేట్ ప్రొఫెసర్ వంశీకృష్ణతో కలిసి ప్రత్యేకంగా సమావేశమయ్యారు.


## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి-2 (ARMB), హైదరాబాద్

ఇం.నెం.1-8-563/1, 1వ అంతస్తు, సంధ్యా థియేటర్ ఎదురుగా, ఆర్‌టిసి క్రాస్ రోడ్స్, చిక్కడపల్లి, హైదరాబాద్-500020. ఫోన్ నెం. 040-23461614, ఇమెయిల్: sbi.20945@sbi.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1)కు నిబంధనతో చదువబడే, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/తాకట్టు పెట్టబడిన, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు **''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా''** మరియు **''అక్కడ ఏమున్నదో అదే''** ప్రాతిపదికన **24-06-2026**న విక్రయించబడతాయని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

| | | రిజర్వు ధర | బయానా |
|---|---|---|---|
| 1 | మెసర్స్ Jay Ess అసోసియేట్స్ (యజమాని: శ్రీ వసర్ల వెంకట్ తండ్రి శ్రీ వి.సూర్యనారాయణ) | రిజర్వు ధర | బయానా |
| | **ఆస్తి ఐడి: SBIN90920797622:** 13-05-2016 తేదీనాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ 3982/2016 ప్రకారం **శ్రీ వసర్ల వెంకట్ తండ్రి శ్రీ వి.సూర్యనారాయణ** పేరున కలిగి ఉండి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం పరిధిలో, జిహెచ్‌ఎంసి ఎల్‌బి నగర్ సర్కిల్ III బ్లాక్ నెం.4, వార్డ్ నెం.5 పరిధిలో, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం వద్ద గల, శారద నగర్ కాలనీలో సర్వే నెం.49/AA మరియు 50/AA లో ఆర్‌సిసి రూఫింగ్‌తో 1008 చ.అ. ప్లింత్ ఏరియా గల, (22-03-2022 తేదీనాటి మార్ట్‌గేజ్ డీడ్ డాక్యుమెంట్ ప్రకారం) 161.67 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.258పై నిర్మించబడిన, మున్సిపల్ నెం.5-4-1304/3 కలిగిన ఇల్లు యావత్తు, **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం.259, **తూర్పు:** 25 అడుగుల వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.257, **పడమర:** ప్లాట్‌నెం.282. | రూ. 85,00,000/-<br>**బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-**<br>**20-05-2026** నాటికి బకాయి మొత్తం: **రూ. 1,24,60,176.00**, అనుషంగిక చార్జీలు, తదుపరి వడ్డీ మరియు వ్యయాలు మినహా. | రూ. 8,50,000/- |
| | **సదరు అమ్మకం డిఆర్‌టి-1, హైదరాబాద్ వద్ద పెండింగ్‌లో ఉన్న SA No.465/2024 ఫలితానికి లోబడి ఉంటుంది.** | | |
| 2 | **M/s డి క్రాఫ్ట్స్ డెంటల్ ల్యాబ్, (భాగస్వాములు:1) శ్రీ యలమంచి శ్రీనివాస్ తండ్రి శ్రీ యలమంచి నాగేశ్వర రావు మరియు యలమంచి నర్మిల్ తండ్రి శ్రీ యలమంచి శ్రీనివాస్** | రిజర్వు ధర | బయానా |
| | **ఆస్తి ఐడి: SBIN78278404655:** **శ్రీ యలమంచి శ్రీనివాస్** పేరున కలిగి ఉండి, 897 చ.గజాలలో 38 చ.గజాలు విస్తీర్ణపు భూమి యుడిఎస్‌తో సహా, కామన్ ఏరియాతో పాటు, 1135 చ.అ. బిల్టప్ ఏరియాతో, డొల్లపల్లి గ్రామం, కొంపల్లి మున్సిపాలిటి పరిధి, దుండిగల్, గండిమైసమ్మ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వద్ద గల, గంగస్థాన్‌లో HUDA లేఅవుట్ పర్మిట్ నెం.8/MP2/PLG/H/05 మరియు ఫైల్ నెం.5731/MP2/HUDA/2004చే కవర్ చేయబడిన సర్వే నెం.148/పార్ట్ (లింక్ డాక్యుమెంట్ 148/ఎ ప్రకారం)లో ప్లాట్ నెం.20 పార్ట్ మరియు 21పై ''అంతటి ఎన్‌క్లేవ్'' బిల్డింగ్ కాంప్లెక్స్‌లో మూడవ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.303 యావత్తు, ఫ్లాట్ నెం.303 సరిహద్దులు: **ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఫ్లాట్ నెం.304, **తూర్పు:** కారిడార్, **పడమర:** ఖాళీ. | రూ. 37,00,000/-<br>**బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-**<br>**20-05-2026** నాటికి బకాయి మొత్తం: **రూ. 59,85,640.00** అనుషంగిక చార్జీలు, తదుపరి వడ్డీ మరియు వ్యయాలు మినహా. | రూ. 3,70,000/- |
| | **సదరు అమ్మకం డిఆర్‌టి-1, హైదరాబాద్ వద్ద పెండింగ్‌లో ఉన్న SA No.17/2026 ఫలితానికి లోబడి ఉంటుంది.** | | |

**వేలం తేదీ: 24-06-2026, సమయం: ఉ. 11.00 నుండి సా.4 .00 గం. వరకు**
**ప్రతి 10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో**

ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనడానికి, బిడ్డర్లు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ (పి.ఎస్.బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) వారి (**https://www.baanknet.com**) (పి.ఎస్.బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్) ను దర్శించాలని సూచించడమైనది. సాంకేతిక సహాయం కోసం దయచేసి పి.ఎస్.బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ హెల్ప్‌డెస్క్ నెం. 82912 20220 కు కాల్ చేయండి, ఇ-మెయిల్ ఐడి- **support.baanknet@psballiance.com** మరియు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్‌లో అందుబాటులో ఉన్న ఇతర హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించండి. పి.ఎస్.బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో రిజిస్ట్రేషన్ స్థితి మరియు EMD స్థితి కోసం, దయచేసి **support.baanknet@psballiance.com** ను సంప్రదించండి. ఆస్తి, ఆస్తి వివరాలు, ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమనిబంధనల కోసం **https://www.baanknet.com** ను దర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణల కోసం, హెల్ప్‌డెస్క్ నెం. 8291220220ను సంప్రదించండి.

**https://www.baanknet.com** వెబ్‌సైట్‌లో ఆస్తి కోసం వెతుకుతున్నప్పుడు, బిడ్డర్లు పైన పేర్కొన్న ప్రాపర్టీ ఐడి నంబర్‌ను ఉపయోగించాలని సూచించడమైనది.

**మేనేజర్ శ్రీ కె. పరమేశ్వర రావు** గారిని సెల్ నెం. **9866089108**లో సంప్రదించండి. మీరు మమ్మల్ని **sbi.20945@sbi.co.in** ఇ-మెయిల్ ద్వారా కూడా సంప్రదించవచ్చు.

తేదీ: 21-05-2026, ప్రదేశం: హైదరాబాద్ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, SARB-2, హైదరాబాద్


# నిందితుడికి 20ఏళ్ల జైలు

నిందితుడు పర్వేష్‌యాదవ్

జవహర్‌నగర్, మే 29: పోక్సో కేసులో ఓ నిందితుడికి 20ఏళ్ల జైలు శిక్ష, రూ. 10వేల జరిమానా విధిస్తూ మేడ్చల్ పోక్సో కోర్టు శుక్రవారం తీర్పు వెల్లడించింది. జవహర్‌నగర్ ఎస్‌హెచ్‌వో సైదులు తెలిపిన వివరాల ప్రకారం... అరుంధతినగర్‌లో ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం అలహాబాద్, ధూమాన్ గంజ్ గ్రామానికి చెందిన పర్వేష్ యాదవ్(25) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇంటి పక్కనే ఉండే ఆరేళ్ల చిన్నారికి మాయమాటలు చెప్పి అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడిన ఘటనలో 1 డిసెంబర్ 2024లో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. నిందితుడైన పర్వేష్‌ను పోలీసులు 6 డిసెంబర్ 2024లో రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు పూర్వాపరాలు విన్న మేడ్చల్ కోర్టు నిందితుడిని దోషిగా నిర్ధేశిస్తూ 20ఏళ్ల జైలు జీవితం, రూ. 10వేల జరిమాన చెల్లించాలని తెలిపింది.

# శిశువు మృతదేహం లభ్యం

కీసర, మే 29: 1-2 రెండు రోజుల వయస్సు గల నవజాత శిశువు లభ్యమైన ఘటన కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర పోలీసుల కథనం ప్రకారం.. నాగారం విజయపురి కాలనీ, రోడ్డు నెం.4లోని దోబీఘాట్ ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు 1-2 రెండు రోజుల నవజాత శిశువును కవర్‌లో వదిలివెళ్లారని, అక్కడికి నుంచి దుర్వాసన వస్తోందని కీసర పోలీస్‌స్టేషన్ మొబైల్ ఇన్‌చార్జి పీసీ జంగయ్యకు 100 డయల్ ద్వారా శెట్టి సోమరాజు అనే వ్యక్తి సమాచారం ఇచ్చాడు. దీంతో వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా నవజాత మగశిశువు మృతదేహం కనిపించింది. అనంతరం అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని శిశువును పరిక్షించి మృతిచెందిన్నట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. కీసర పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


## నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

### OLD AGE HOME

★ వృద్ధులు, NRI's లగ్జరీ రూమ్స్, లిఫ్ట్ @ మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్నవారికి 24/7 మెడికల్. ఉప్పల్ & చీర్యాల్ X రోడ్. మీన్స్ హోమ్స్, భో. వ. 7981467036, 9391039990, 6281125552. NT-358413

### GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-359949

### WATER PROOFING

★ JBL Water Proofing Since 2006. New & Old Bathrooms, Tiles Joint Staircase & Balcony, Water Tank & Sump, Wall & Slab & Weather Proof Coating, 7 yrs. Warranty. 9010425273. NT-358520

### PLOT FOR SALE

★ Open Plots for Sale: Jangaon Suryapet Highway Road, 150 Square yards Rs. 5 Lakhs. Cont: 6304353181 / 9490119762. NT-358552

★ కమర్షియల్ 200 చ.గ. ఉత్తరం ప్లాట్స్ @ ఆలేరు టు జీడికల్ రోడ్డులో (వాకబుల్ టు వరంగల్ హైవే) 100 అ.రోడ్డుకు 30 లక్షలు. Ph: 9966080022/8885059229 NT-359231

### FLAT FOR SALE

★ ఈస్ట్‌ఫేస్ 3 BHK ఫ్లాట్ ఫర్ సేల్ 1640 Sq (ఓనర్ అబ్రాడ్ వెళ్తున్నందున తక్కువ రేటుకి ఇవ్వబడును) జవహర్‌నగర్ కాలనీ, చందానగర్. Ph: 9490809057/9849212752 NT-358569

### LAND FOR SALE

★ తెలంగాణ నాందేడ్ హైవే పిట్లం దగ్గరలో ఐదు గుంటలు రెండున్నర లక్షలు మాత్రమే. ఆంధ్ర శ్రీశైలం దోర్నాల దగ్గరలో ఆరున్నర లక్షలకు అర ఎకరం శ్రీగంధం మొక్కలతో ల్యాండ్ ఇవ్వబడును. 9515999718. NT-357622

### HOUSE FOR SALE

★ హయత్‌నగర్ Old హైవే దగ్గర 80 చ।।గ।। లో G+1 హౌస్ 65 లక్షలకే & 3 BHK (2200 Sft) ప్లాట్, Each ఫ్లోర్ 1 ప్లాట్, Deer పార్క్ దగ్గర, 9000933038 NT-359230

### CHANGE OF NAME

★ I, SANTOSH V CHIDRI, S/o. Dr. VIJAY KUMAR CHIDRI, R/o.H.No. 2-17-25/24, Sai Ram Colony, Near Sai Baba Temple, Uppal, Medchal-Malkajgiri-District-500039, Telangana. I have changed my name from SANTOSH CHIDRI to SANTOSH V CHIDRI NT-356354

★ I Lakshmi Sreemanthula W/o. Sreemanthula Ram Babu R/o Flat No-a 1101-11th Flr, Lakshmis Cadillac Kondapur Telangana 500 084 have changed my name to Lakshmi Rambabu NT-50728

★ I Himabindu W/o. Vinay Kumar Reddy Mandla R/o Flat No: 401, Madonna Apartment, Agriculture Colony, Hasthinapuram, Karman ghat, Ranga Reddy, Telangana 500079 have changed my name to Panduga Himabindu. NT-50740

★ I, Burugu Priyanka W/o.Burugu Maheswar Reddy, R/o.H.no.2-46, Adibatla Village, Ibrahimpatnam Mandal, RR dist-501510. Have Henceforth Changed My name as Kallem Priyanka Reddy. For all Future Purposes NT-358421

★ I, SEELAM DRUSHIKA D/o SEELAM NAVEEN KUMAR R/o 4-7-139/1/101, Ganga house, Nagendra Nagar, Habsiguda, Secunderabad -07, Telangana. Both my mother names SEELAM DEENA RANI and KUMMARI DEENA RANI refer to one person. NT-356452

★ I, KONDAPARTHY ARAVINDH KUMAR, S/o. PEDDAYA CHARY KONDAPARTHY, R/o.H.No.4-11-015, Syndicate Bank Colony, Lane Beside Medplus, West Marredpally, Secunderabad, Hyderabad, Telangana-500026, Change my name from KONDAPARTY ARAVINDH KUMAR (Old name) to **KONDAPARTHY ARAVINDH KUMAR** (New Name) NT-358334

### LOST

★ I, Sanjeeva Reddy Baddam, lost my Indian Passport bearing No. J2833047 while shifting residence. If found, kindly return it to H.No. 2-28, Pocharam, Opp. Infosys Main Gate, Ghatkesar, Medchal Dist, Telangana-500088 or submit it to the nearest police station. Cont: 9182155421. NT-02738

### LOST

★ I, PARMATMA MURMU S/o GANESH MURMU, R/o 8-82, Street No. 10, Narsingi, Puppaiguda, Gandipet, Ranga Reddy District-500075, Telangana, Lost My Original Passport bearing No. U2507659. while I was traveling by RTC Bus from Narsingi to Gandipet on 24-02-26, If Anybody found Contact. 6200592698 NT-358548

★ I,VISLAWATH PREM KUMAR S/o. VISLAWATH MAHESH R/o.H-No. 6-89, Plotno-5, SLNS Colony, Meerpet, Balapur X Road, Rangareddy-500097, Lost my Original Passport (S3405344) while travelling on my motorcycle from Chandrayangutta to Aramghar, Hyderabad. on 25-05-26. If anybody found Contact. 9985855494 NT-358548

★ I, SULOCHANA SUVARNA W/o. RANGI GSANAPATHI R/o 2-2-1109/51/B, Ganga bowli, Amberpet, Hyderabad -13, Telangana. Have lost my land registered document of original settlement deed no. 2669/2023 SRO chout uppal while House shifting if found please cont:-9490148205 NT-356452

★ I, RANGI GSANAPATHI S/o Late Rangi Bapu R/o 2-2-1109/51/B, Ganga bowli, Amberpet, Hyderabad -13, Telangana. Have lost my land registered document of original settlement deed no. 2668/2023 SRO chout uppal while House shifting if found please cont:-9989906565 NT-356452

★ I, M. Indira Priya Darshini, W/o Shiva Prasad, R/o H.No. 2-2-1167/11/A/3, Tilaknagar, New Nallakunta, Hyderabad–500 044, have misplaced original Sale Deeds bearing Nos. 7454/2016, 8496/2016, 1494/2017, 1799/2017, 1800/2017 and Pattadar Pass Books bearing Nos. T05260211568, T05260211569, T052602 11749, T05260211928 near Tilaknagar xerox shop area on 23.05.2026. If found, Ph: 80080 33303. NT-356452

★ NARAGANI GOURI LAKSHMI W/o, NARAGANI VENU GOPAL, R/o, Hno, 1-3-176/10, kavadiguda, Secunderabad Hyderabad 500080 Telangana I have lost my saledeed no 3140/2001 Sro Chikkadpally lost by me if found cont: 9959450847 NT-356452

### WANTED

★ ఆర్టీసి X రోడ్ గాంధీనగర్ నందు బాయ్స్ హాస్టల్‌కు వంట మనుషులు (భార్య భర్తలు) కావలెను. వసతి, భోజనం ఫ్రీ+ జీతం. ఫోన్ 9966069692/9292101119 NT-358333

★ మెయిల్స్ సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సదుపాయం: (Accommodation)కల్పించబడును. ప్రాంతం: కోకాపేట్, హైదరాబాద్ Cont: 8790782255/895422255 NT-356451

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) | ప్రతి అదనపు లైనుకు రూ.75/-

మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

9182777805
9182777209
9182777126
9182777125
9182777204
9182777205